RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 269 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం, 16 - ఫిబ్రవరి 2024

# రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు

## సోనియా గాంధీని ఆహ్వానిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి..



వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయం ఎదుట ఉన్న ఖాళీ ప్రదేశంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసింది. సెక్రటేరియట్, అమరవీరుల స్మారకం మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు బుధవారం రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు, అవశ్యకత గురించి నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. టెలికాం రంగంలో రాజీవ్ గాంధీ విప్లవాత్మక మార్పు తెచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయం ఎదురుగా స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చరిత్రలో నిలిచిపోయే సందర్భమని పేర్కొన్నారు. ఒక పక్క అంబేద్కర్, మరోపక్క ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డి విగ్రహాలు ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ ఇక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం లేని లోటు స్పష్టంగా కనిపించిందని అందుకే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అంటూ కొనియాడారు.రాజీవ్ గాంధీ విగ్రహం కేవలం జయంతి, వర్ధంతులకు దండలు వేసి దండాలు పెట్టడానికే కాదని.. మహానుభావుల విగ్రహాలు చూసినపుడు వారి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్న భావన మనకు కలగాలంటూ రేవంత్ రెడ్డి చెప్పారు. ఇది చరిత్రలో నిలిచిపోయే సందర్భమని.. సెక్రటెరియేట్ ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్నన్ని రోజులు ఈ సందర్భం గుర్తుంటుందని తెలిపారు. అందరికీ ఆదర్శంగా ఉండే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోబోతున్నామని.. విగ్రహావిష్కరణకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.కాగా.. సచివాలయం ఎదుట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై బీఆర్ఎస్ స్పందించింది. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధం ఏంటని.. ఇక్కడ ఆయన విగ్రహం ఎందుకంటూ ప్రశ్నలు సంధించింది. సచివాలయ ప్రాంగణంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచించారు. సచివాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించిందని.. ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. దేశానికి చేసిన సేవల రీత్యా రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉందని.. కానీ తెలంగాణ తల్లి అత్యంత ముఖ్యం అని వివరించారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజప్తి చేశారు.

# ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ గుడ్ న్యూస్



వాస్తవ తెలంగాణ న్యూస్ :భారత రాష్ట్ర సమితి ఫిబ్రవరి 17, శనివారం నాడు పార్టీ అధినేత కె చంద్రశేఖర్ రావు 70వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలోని సుమారు 1000 మంది ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమాను బహుమతిగా ఇవ్వాలని యోచిస్తోంది. ఏడాదికి లక్ష రూపాయల బీమా కవరేజీని అందించనున్నట్టు పార్టీ నేత టి సాయి కిరణ్ తెలిపారు. దీనితో పాటు, శారీరక వికలాంగులకు %దీ=ా% వీల్‌చైర్‌లను అందజేస్తుందని ఆయన తెలిపారు. కేసీఆర్ జీవితంపై "తానే ఒక చరిత్ర" (ఆయన చరిత్ర వ్యక్తి) అనే డాక్యుమెంటరీతో ఆయన చిన్ననాటి నుంచి ఇటీవల జరిగిన 'ఛలో నల్గొండ' సభ వరకు ప్రధాన ప్రతిపక్షనేతగా ఆయన జీవితంపై 30 నిమిషాల డాక్యుమెంటరీని 17వ తేదీన విడుదల చేయనున్నారు.హైదరాబాద్ లో పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, క్యాడర్‌తో సహా సీనియర్ నేతలందరూ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రం, నగరం నలుమూలల నుండి కార్యకర్తలు తమ తమ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించి ఆ రోజు ఉదయం 9:30 గంటలకు తెలంగాణ భవన్‌కు చేరుకోవాలని శ్రీనివాస్ యాదవ్ కోరారు.

## టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదల.. మే 17న రాతపరీక్ష

హైదరాబాద్ : టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు లేదా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ రాతపరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తుల స్వీకరణ నేటి నుంచి ప్రారంభమైంది. దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 22. ఎస్సీ, ఎస్టీలు రూ. 250, ఇతరులు రూ. 500 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రూ. 100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 24 లోపు, రూ. 300 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహించిన 12 రోజులకు ఫలితాలను వెల్లడించనున్నారు. తదితర వివరాల కోసం https://polycet.sbtet.telangana.gov.in/ అనే వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చు.

# ఏకగ్రీవం కానున్న మూడు ఎంపీ స్థానాలు



వాస్తవ తెలంగాణ న్యూస్, ఆంధ్రప్రదేశ్ : ఆంధ్రప్రదేశ్ లో రాజ్యసభ ఎన్నికలకు మొదటి ఘట్టం పూర్తయింది. ఫిబ్రవరి 15తో రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఫిబ్రవరి 8వ తేదీన రాజ్యసభ ఎన్నికల కోసం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గురువారంతో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది. అయితే ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ అవుతున్న మూడు స్థానాల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే బరిలో నిలిచింది. ఆ పార్టీ నుంచి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు,మేడా రఘునాథ రెడ్డి మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందించారు. ఈ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ దూరంగా ఉన్నప్పటికీ ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో మొత్తం మూడు రాజ్యసభ స్థానాలకు నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు పేర్కొన్నారు.అయితే సాధారణంగా అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్న పార్టీలు మాత్రమే ఎప్పుడూ బరిలో ఉంటాయి. కానీ ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా పెమ్మసాని ప్రభాకర్ నామినేషన్ వేశారు. ఈయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కానీ నామినేషన్ల పరిశీలన సమయంలో ప్రభాకర్ నామినేషన్ తిరస్కరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఎన్నికల్లో పోటీకి కనీసం పదిమంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లు సంతకాలు చేయాల్సి ఉంటుంది. కానీ నామినేషన్ పత్రాల్లో ఎమ్మెల్యేలు ఎవరూ సంతకాలు చేయలేదు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు మద్దతు కోరేందుకు ప్రభాకర్ చంద్రబాబు నివాసానికి వెళ్లినప్పటికీ, ఆయనకు చంద్రబాబు అపాయింట్మెంట్ దక్కలేదు. మరోవైపు శుక్రవారం అంటే ఫిబ్రవరి 16వ తేదీన నామినేషన్ల పరిశీలన జరగనుంది. నామినేషన్లు పరిశీలన తర్వాత వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించే అవకాశం ఉంది.టీడీపీ పోటీకి దూరం.. ఏకగ్రీవం కానున్న మూడు ఎంపీ స్థానాలు తెలుగుదేశం పార్టీ రాజ్యసభ ఎన్నికలకు దూరణగా ఉండటంతో వైఎస్సార్సీపీకి లైన్ క్లియర్ అయింది. ఈ ఏడాది రాజ్యసభకు ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీఎం రమేష్, కనకమేడల రవీంద్ర కుమార్ ల పదవీ కాలం త్వరలో ముగుస్తుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో పాటు మేడా రఘునాథ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. రెండో సెట్ నామినేషన్ పత్రాలు కూడా అధికారులకు అందజేశారు.

# రామగుండం సీ.పీ నీ కలిసిన సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:ఈరోజు అర్.జి.1 ఏరియా జిఎం శ్రీ చింతల శ్రీనివాస్ నూతనంగా రామగుండం పోలీస్ కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు ఐ.పి.ఎస్ (సి.పి) ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. వారికి స్వాగతం తెలుపుతూ వారికి పుల బోకే అందించటం జరిగింది.జీఎం తో పాటు ఏరియా ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వర్తి మాజీ సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్‌పల్లి మండల ఎల్వర్తి గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ ను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి ఆధ్వర్యంలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డా. జయసుధ, గ్రామ సెక్రెటరీ జీవన్, ఉపాధ్యాయులు పద్మ, పద్మజా రెడ్డి ఉన్నారు.



# పరిశోధనే ప్రగతికి సోపానం: డాక్టర్ అనుప్రీత్ శర్మ





పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:ఫార్మాస్యూటికల్ రంగంలో పరిశోధన ఆవశ్యకత పెరిగిందని, శోధనే పురోగతికి మెల్లురాయిగా మారిందని అను స్పెక్ట్రా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ అనుప్రీత్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'నర్చరింగ్ రీసెర్చ్' అనే అంశంపై గురువారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశా-ారు. ఫార్మాస్యూటికల్, కెమికల్ పరిశ్రమలలో విద్య, పరిశోధనా అవకాశాలు, వాటి ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. చాలా ఫార్మా ఉద్యోగాలకు వ్యక్తులు బ్యాచిలర్ డిగ్రీ నుంచి సీహెచ్డీ వరకు నిర్దిష్ట స్థాయి అర్హత, పరిశోధనా ఉత్సాహాన్ని కలిగి ఉండాలన్నారు. ఫార్యాస్యూటికల్ రంగంలో ఒక బలమైన పరిశోధన పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి తన ఉపన్యాసం ఎంతో దోహదపడుతుందంటూ, నపేరే-ఆడే.. అంటే డేరింగ్ టు కాన్సెప్ట్ గురించి ప్రసంగించారు. విద్యార్థులు,అధ్యాపకులు, పరిశోధకులను ప్రోత్సహించడానికి, నిగూఢమైన పరిశోధనా ప్రపంచంలోని రహస్యాలను ఛేదించడంలో తనవంతు తోడ్పాటునందించారు. పరిశోధనలకు విద్య, నైతికం, నైతిక విలువల బలమైన పునాది అవ-సరమని, ఇవన్నీ గీతం వంటి విద్యా సంస్థల కోర్సుల బోధనా సమ-యంలోనే పెంపొందిస్తారని చెప్పారు. విద్యార్థుల ప్రశ్నలకు సందర్భోచిత జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, అతిథికి ఘన స్వాగతం పలికి, విద్యార్థులు, అధ్యాసకులతో ఆయన విశేష అనుభవాలను సంచుకున్నందుకు సత్కరించారు. కార్యక్రను సమన్వయకర్త డాక్టర్ గటడి శ్రీకాంత్ వందన సమర్పణతో ఈ ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.

# ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నేతలు





మౌలాలి, ఫిబ్రవరి 15 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ 74 వ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం ఆయన నివాసంలో నాలుగో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 4 వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్, దినేష్, బూడిద శ్రవణ్ కుమార్ గౌడ్, పొలగౌని శ్రావణ కుమార్ గౌడ్, స్వామి గౌడ్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొని షబ్బీర్ అలీని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పనులలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





చిలుకా నగర్, ఫిబ్రవరి 15 ( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్ లోని బీరప్పగడ్డ లో నూతన సివరేజ్ పైప్ లైన్ పనులను వాటర్ వర్క్స్ , జి హెచ్ ఎం సి అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. జి హెచ్ ఎం సి ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన హామీల మేరకు, ఎన్నో సంవత్సరాల నుంచి సీవరేజ్ పైప్ లైన్ లేక ఇబ్బంది పడుతున్న బీరప్ప గడ్డ బస్తీ వాసుల అభ్యర్థన మేరకు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు కేటాయింపజేసి పనులు చేయించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ. రాజకుమార్, వాటర్ బోర్డ్ ఏ ఈ. సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్లు కేదార్, శేఖర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండలరెడ్డి, కొక్కొండ జగన్, బాలు,శ్యామ్,శ్రీకాంత్ పెద్ద ఎత్తున బస్తివాసులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





రామంతపూర్, ఫిబ్రవరి 15 ( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పుట్టినరోజు సందర్భంగా గురువారం విజయవాడ లోని శ్రీ కనక దుర్గ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేటర్ గా మూడు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. రామంతపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులకు కృషి చేస్తున్నారని తనకు సహకరిస్తున్న ప్రజలకు నాయకులకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేత తూళ్ళ వీరేందర్ గౌడ్





హబ్సిగూడ, ఫిబ్రవరి 15 (. వాస్తవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంట్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని హబ్సిగూడ వెలుగుట్ట వద్ద జరిగిన బంజారుల ఆరాధ్య దైవమైన సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ గిరిజనుల్లో ఐకత్యనుపెంచి, వారికి ఆదర్శంగా నిలిచి, వారిలో భక్తి భావాలను నింపుతూ గిరిజన జాతిలో చైతన్యాన్ని నింపి నేటి య-ువతకి ఆదర్శంగా సేవలాల్ మహారాజ్ నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుట్ట ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ బానోత్ గోవర్ధన్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు బి.పద్తియ నాయక్, దేశా నాయక్, బానోత్ రమేష్ నాయక్, రాము నాయక్, ధర్మెందర్ నాయక్, శంకర్, బీజేపీ నాయకులు రఘుపతి గౌడ్, ఎల్లాచారీ, ఆలే నరేంద్ర, కే.రవి తేజ, కే.రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థి ద్దిరాజు రవిచంద్ర నామినేషన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





ఉప్పల్, ఫిబ్రవరి 15 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్రను ఖరారు చేస్తూ బిఆర్ఎస్ నేత కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. గురువారం అసెంబ్లీలో నామినేషన్ వేసిన సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ,మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పుట్టం పురుషోత్తం ,గంధం నాగేశ్వరావు ,బన్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొని వద్దిరాజు రవిచంద్రను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్.**



నెల్లూరు.ఫిబ్రవరి.15(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు అర్బన్,రూరల్ మండలాలలో అర్హులైన వారి కోసం జర్నలిస్టు కమిటీ సభ్యులతో కలసి వారం రోజుల లో అనువైన స్థలం గుర్తించాలని నెల్లూరు ఆర్డీఓ ను ఆదేశించారు.నెల్లూరు నగరం మినహా కావలి,కందుకూరు,ఆత్మకూరు , నెల్లూరు డివిజన్లలో ఇళ్ళ స్థలాల కోసం భూమి సిద్ధం గా వున్నందున అర్హులుగా గుర్తించిన వారి జాబితాను ఇన్చార్జి మంత్రి ఆమోదం తీసుకుని స్థలాల పంపిణీకి చర్యలు చేపట్టాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్డీఓ మలోల , కమిటీ సభ్యులు %ఎష్ట్ర%.మస్తాన్ రెడ్డి, వి.వెంకటేశ్వర్లు,జిల్లా సమాచార శాఖ %ణణ% సదారావు

# సంగారెడ్డి జిల్లాలో తగ్గని బస్సు ప్రయాణికుల రద్దీ.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ బస-్సుల్లో రద్దీ ఎక్కువైంది పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో ఎక్కడి ప్రయాణించాలన్న మహిళలు ఉచిత బస్సుకే మొగ్గు చూపుతున్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ జన జాతర నెలకొంది ఏ బస్సు చూసినా ప్రయాణికులతో నిండిపోయింది. అలాంటప్పుడు ఆర్టీసీ అధికారులు కొన్ని బస్సులను రూట్లో పెట్టుకొని ఏ రూట్ లో ఎన్ని బస్సులు వేయాలనేది తెలుసుకొని వేయాలని జీఎం గారు తెలుసుకోవాలని విజ్ఞప్తి. ప్రజలకు ఉంది కాబట్టి కానీ బస్సులు వే-స్తారా వేయరా అని ఇబ్బంది ఉండదు అలాంటప్పుడు అధికారులు గట్టిగా బస్సులను వేసి ప్రజలను ఆదుకోవాలని సంగారెడ్డి ఆరేమో కూర్చున్నారు

# సంగారెడ్డి జిల్లా స్వయం పాలన దినోత్సవం.



సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం :సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం మరవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధించారు కలెక్టర్గా సునీత డి ఓ గా నాగార్జున ఉపాధ్యాయులుగా శృతి మహేశ్వరి వరుణ్ తేజ్ రాకేష్ రెడ్డి నరేష్ శృతి శివకుమార్ వివరించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్ఎం నాగిరెడ్డి బహుమతులు అందజేశారు. విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని హెచ్ ఎం నాయుడు తెలిపారు విద్యార్థుల లో ఉన్న లోపాలను వెలిగి తీసేందుకే స్వయం పాలన దినోత్సవం పెడతామని ఆయన వివరించారు తోటి విద్యార్థులకు కలెక్టర్గా ఉపాధ్యాయులుగా పని చేయడం ఎలా ఉంటుంది అనేది విద్యార్థులకు రాబోయే భవిష్యత్తులో అవసరం ఉంటుందని హెచ్ఎం గారు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ బిసోళ్ళ శ్రీధర్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే స్వయం పరిపాలన సాధ్యమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మాజీ సర్పంచ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బిసోల్ల శ్రీధర్, సుద్ధగోని శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. భీమ్ భరత్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సత్య నారాయణరెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రకాష్, తౌఫిక్, రవీందర్ రెడ్డి, రాములు, కృష్ణారెడ్డి, రాములు రామచందర్, శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, ప్రశాంత్, శ్రీనాథ్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, నసీరుద్దీన్, మహబూబ్ హుస్సేన్, సర్ధాజ్ ఉన్నారు.

# తెలంగాణ రెకాగ్నైస్డ్ స్కూల్స్ మానేజ్మెంట్ అసోసియేషన్ నూతన కమిటీ

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:పెద్దపెల్లి జిల్లా రామగుండం మండలం లోని గోదావరిఖని లో ఉన్న స్థానిక గాంధీ నగర్ లో ఉన్న గీతాంజలి హై స్కూల్ లో తెలంగాణ రెకాగ్నైస్డ్ స్కూల్స్ మానేజ్మెంట్ అసోసియేషన్ రామగుండము కార్పొరేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికకు ముఖ్య పరిశిలకులుగా రాష్ట్ర కార్యవర్గ ప్రధాన కార్యదర్శి ఆరుకాల రామ చంద్రారెడ్డి వ్యవహరించారు అనంతరం సభ్యులందరి ఆమోదంతో అధ్యక్షుడిగా ఆదర్శందే సమ్మారావు,ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శిగా లక్కాకుల రవి మరియు ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వరరావు,కోశాధికారిగా నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ రహమాన్ ,సునీత లను ఎన్నుకున్నారు ఎన్నికయినా సభ్యులను వివిధ పాఠశాలల యజమానులు అభినందించారు అనంతరం అధ్యక్షుడిగా ఎన్నికయినా సమ్మారావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల మనుగడకు మరియు సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని అందరం కలిసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ భారత పౌరులుగా తీర్చి



దిద్దాలని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమము లో వివిధ పాఠశాల యజమానులు రవీందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,రెహమాన్,యాదగిరి గౌడ్ ,తిరుపతి రెడ్డి ,లక్కాకుల రవి , అంజారెడ్డి,రమేష్ ,వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా మార్చడానికి విద్యార్థులు కృషి చేయాలి

**సీపీ ఎం శ్రీనివాసులు ఐపిఎస్**

విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: గోదావరిఖని లోని మెడికల్ కాలేజీ లో యాంటీ ర్యాగింగ్ మరియు యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసులు ఐపిఎస్. (డిఐజి ) విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పై యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అవగాహన సదస్సుకు హాజరైన సుమారు 400 మంది విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ. బాధ్యతలు తీసుకున్న రోజునే మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటన తనను కలిపివేసిందని, వెంటనే మెడికల్ కళాశాల విద్యార్థులకు కౌన్సిలింగ్, సలహాలు ఇవ్వడం కాకుండా, భవిష్యత్తులో ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించరించాలి అనే ఉద్దేశంతో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని సీపీ సూచించారు.రామగుండం పోలీసులు, అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహిసా-మన్నారు. ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడడం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ జూనియర్‌లను సోదరులుగా, గైడ్ లాగా, పెద్ద మనిషి లగా, ఉంటూ వారికి అండగా ఉండాలని, వారికి సహకరించాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని సీపీ పేర్కొన్నారు. విధ్యార్థులు ర్యాగింగ్ వంటి హీనమైన చర్యలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తు నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలలో ప్రత్యేక పోలీస్ టీం లను ఏర్పాటు చేయడం



జరుగుతుందన్నారు. అన్ని కళాశాలలో షీ టీమ్ బృందాలు మఫ్టీల్లో తిరుగుతూ, బాడీ కెమెరాలతో రికార్డ్ చేస్తూ నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఇలాంటి ఆకతాయి పనులు గాని ర్యాగింగ్, ఈవ్ టిసింగ్ వంటి చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డేగ కళ్ళతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు సీపీ పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి "ర్యాగింగ్ అనేది నేరం" అనే వార్నింగ్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా.ఎం.చేతన ఐపీఎస్ డిఎస్పి పెద్దపల్లి, డా.హిమబిందు సింగ్ ప్రిన్సిపాల్ ఎస్ ఐ ఎం ఎస్ రామగుండం, ఎం.జ్యోతి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెషన్స్ కోర్టు పెద్దపల్లి పెద్దపల్లి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నుండి చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్ కమలాకర్ సిడిపిఓ పెద్దపల్లి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, షీ టీం ఎస్సైలు రాజేంద్రప్రసాద్, హైమ, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు శరణ్య సుగుణాకర్, స్వామి, షీ టీమ్ సభ్యులు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గిఫ్ట్ ఏ స్మైల్.గాజుల శశివర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విలేజి రామగుండం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని.సచిన్ స్పోర్ట్స్ యజమాని గాజుల మల్లేష్ కుమారుడు గాజుల శశివర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విలేజి రామగుండం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్. క్యారం బోర్డు. సెటిల్ బ్యాట్లు. ట్రాక్ సూట్. టీ షర్ట్స్.. కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించి చాక్లెట్లు పంచి క్రీడా సామాగ్రిని ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాతిపెల్లి రవికుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది.దేవి లక్ష్మీ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం కార్పొరేషన్ నగర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాతిపెల్లి రవికుమార్. మాట్లాడుతూ మన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ స్వతహాగా క్రీడాకారుడు అయినందున ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులంతా క్రీడల్లో రాణించి అంతర్జాతీయస్థాయిలో రాణించాలని కోరారు.. విద్యార్థుల్లో క్రీడలతో మానసికమైన ఉల్లాసం. క్రమశిక్షణ. ఫిట్నెస్. ఏకాగ్రత. నాయకత్వ లక్షణాలు కూడా అలవాడతాయని క్రీడల్లో రాణిస్తూ బాగా చదవాలని. సచిన్ స్పోర్ట్స్ యజమాని గాజుల మల్లేష్ తన కుమారుని




పుట్టినరోజు కార్యక్రమం విద్యార్థులకు సహాయం చేసి సేవా కార్యక్రమంగా మలచినందున ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండోజు సాయికుమార్. రియల్ ఎస్టేట్ వ్యాపారి కిషన్. ఉపాధ్యాయురాలు. ఉమారాణి విద్యార్థులు పాల్గొన్నారు..

# పుల్వామాలో బాంబు దాడిలో మరణించిన అమరవీరులకి ఘనంగా నివాళి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పుల్వామా అమరవీరుల నివాళి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మేడగోని రవీందర్ సహ కార్యదర్శి ములుకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14ప్రేమికుల దినోత్సవం కాదని అమర వీరుల సంస్మరణ దినం అని అన్నారు 2019 ఫిబ్రవరి 14న కాశ్మీర్ లోని పుల్వామా ప్రాంతంలో ఉగ్రవాదుల బాంబు దాడిలో 40 మంది భారత వీర జవానులు మ-రణించడం జరిగింది. ఆ రోజున యావత్తు భారతదేశంలోని సమాజమంతా కూడా దిగ్భ్రాంతికి లోనై కన్నీటి పర్యంతమైంది ప్రపంచ దేశాలు పుల్వామా దాడిని ఉగ్రవాదుల చర్యని ఖండించడం జరిగింది. ఆరోజున మరణించిన అమరవీరులకి వారి ఆత్మ శాంతి చేకూరాలని భారతదేశం యొక్క జవాన్ల వెంట భారతదేశంలోని ప్రతి పౌరుడు వెన్నంటే ఉంటారని ఈ దేశ రక్షణలో జవాన్లతో పాటు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు వెన్నంటి ఉంటారని తెలియజేయడం జరిగింది. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం పేరుతో ఇతర దేశాలు పాశ్చాత్య సంస్కృతిని భారత సాంప్రదాయాలపై రుద్దడానికి చేసిన కుట్ర అని అన్నారు భారత సాంప్రదాయాన్ని సంస్కృతిని దెబ్బతీయడానికి పాశ్చాత్యదేశాలు మల్టీ



మిలియనీర్ కంపెనీలు వ్యాపారం చేసుకోవడానికి ప్రేమికుల దినోత్సవం పేరుతో చేస్తున్నారని నిజమైన ప్రేమకి ఒకరోజు అవసరం లేదని స్వచ్ఛమైన ప్రేమ ప్రతిరోజు ప్రతిక్షణం ఉంటుందని అన్నారు ప్రతి సంవత్సరం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 14న అమర వీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మ్యాడగొని రవీందర్ ములుకుంట్ల శ్రీనివాస్ కాస సత్యనారాయణ కొండపర్తి లింగన్న లక్ష్మయ్య శ్రీనివాస్ అరెల్లి జలెందర్ యశ్వవంత్ మద్దెల శ్రీనివాస్ లడ్డు కుమార్ రాకేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళా మృతి

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ// ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మహిళా మృతికి కారణమయ్యారు. నర్సాపూర్ పట్టణం సునీత లక్ష్మారెడ్డి కాలనీకి చెందిన బుడగ జంగం కులానికి చెందిన సంకు దుర్గమ్మ 48 సంవత్సరాలు రోజు భిక్షాటన చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. రోజు మాదిరిగానే గురువారం ఉదయం 6 గంటల సమయంలో మెదక్ రోడ్డు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు దాటుతున్న క్రమంలో ఆర్టీసీ డ్రైవర్ అతివేగంతో నిర్లక్ష్యంగా బస్సు నడుపుతూ మహిళను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు



# వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గాయత్రి దేవి.

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి-త్రీ వన్ నైన్ ఫోర్. ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రీ దేవి ఘనంగా సన్మానించారు
ఈ మేరకు ఆమె జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండయ్య జిల్లా కార్యదర్శి రత్నా భాస్కరరావు యూనియన్ నాయకులు రవికుమార్ సయ్యద్ యాదుల్లా లక్ష్మీనారాయణ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. జిల్లాలో ఆసుపత్రులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి గవర్నమెంట్ హాస్పిటల్ అండగా ఉంటుందని ఆమె తెలిపారు పొరపాటున ప్రవేటు ఆసుపత్రులకు పోయి బిల్లులు ఎక్కువ చేసుకోరాదని ఆమె తెలిపారు. కానీ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు



లేకుండా ఓన్లీ డాక్టర్లు మాత్రమే మీటింగులు పెట్టి ప్రతినిధులకు వార్తలు చెప్పుతూ కాలం గడుపుతున్నారని రోగులు తెలుపుతున్నారు ఎందుకు సంబంధించిన విషయం కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి పేషెంట్లు తెలుపుతున్నారు.

# సంగారెడ్డి మండలం స్వయం ఉపాధి బాటకి బాటలు వేసుకోవాలి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మహిళా పొదుపు సంఘాల సభ్యులు స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని జ్యోతి పేర్కొన్నారు సంగారెడ్డి కంది మండలం మహిళా సమైక్య సభ్యులతో సంగారెడ్డి లోని. డి ఆర్ డి ఏ కార్యక్రమంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు ఈ బ్యాంకు రుణాల్లో సంఘ సభ్యులు మాట్లాడుతూ మాకు బయట తీసుకుని కంటే ఇంట్రెస్ట్ ఎక్కువ పడుతుందని సంఘ సభ్యులు తెలిపారు ఇవి ప్రతి నెల ఆడిట్ చేసి మాకు ఎంత వస్తుంది ఎంత పోతుంది అనేది చెప్పే నాథుడు లేడు కాబట్టి మరి పై అధికారులు దీనిపై స్పందించి మమ్ములను ఆదుకోవాలని మేము కోరుకుంటున్నాము.



# సేవాలాల్ జయంతి వేడుకల కు హాజరైన జైపాల్ రెడ్డి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన జైరాబాద్ పట్టణంలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు డిసిసి బి మాజీ చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు ఏం జైపాల్ రెడ్డి పాల్గొన్నారు నాట్యం చేశారు. గిరిజనులు వాళ్ల సంప్రదాయాల ప్రకారం వారు వారు విధులు పాటించడం వారికి అనుకూలంగా ఉంటుందని జైపాల్ రెడ్డి తెలిపారు అలాంటప్పుడు గిరిజనులకు ఉన్నటువంటి హక్కులను గవర్నమెంట్ వారి హక్కులను వారికి పొందేలా చూడాలని సేవాలాల్ జయంతి వేడుకల సందర్భంలో. సేవాలాల్ కులదైవమైన సేవాలాల్ మహారాజు నాయకులు మాకు కల్పించాలని జైపాల్ రెడ్డికి విన్నవించారు.



# బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ కాంగ్రెస్ లో చేరిక

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:కాంగ్రెస్ పార్టీలో చేరినా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందినా ఎంపీటీసీ బ్యాగరి లక్ష్మీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పఠాన్ చేరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో గురువారం చెశారు ఈ కార్యక్రమం లో పీసీసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, బొల్లారం కౌన్సిలర్ చంద్రరెడ్డి వీరారెడ్డి ఎంపిటీసి లు నాగేందర్ గౌడ్,గోవర్ధన్ గౌడ్, నాయకులు ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయశంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్

**సీఎం రేవంత్ తో నీలం మధు భేటీ**

**కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా -నీలం మధు**

వాస్తవ తెలంగాణ న్యూస్-పటాన్చెరు : కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్ సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందించి పుష్పగుచ్ఛ%శీ%తో ఘనంగా సత్కరించారు. నీలం మధు చేరికను రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా సైనికునిగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడతామని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో



మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి రాహుల్ గాంధీకి బహుమానంగా ఇస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి ,మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రోహిన్ రెడ్డి, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**– బీఆర్ టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని బీఆర్ టియూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం పలు పరిశ్రమలో కకార్మికులను కలిసి దేశ వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విదానాలను నిరసిస్తూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి రేపటి బంద్ తో తగిన బుద్ధి వచ్చేలా చేద్దామని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడేలా సవరణలు చేసి కార్మికులను, రైతులను మోసం చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. రేపు



జరగబోయే బంద్ లో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వనుకు పుట్టెలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు భీమ్ నాయుడు, శ్రీనాథ్, స్మరణ్, నరేష్, మున్నా నవీన్, కిరణ్, వినయ్, సాయి రెడ్డి, ఆనంద్, చైతన్య, అబిత్ ఖాన్, సంతోష్, బాలు, కార్మికులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ ఘనంగా 285 జయంతి వేడుక



**ముఖ్యఅతిదులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్**

**సేవాలాల్ సమితి ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ**

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ జవహర్ నగర్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేసీఆర్ మార్కెట్ పక్కన ఘనంగా శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా బాలాజీ నగర్ ఫైరింగ్ కట్ట నుండి అంబేద్కర్ నగర్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మేడ్చల్ బిజెపి ప్రెసిడెంట్ పట్లోళ్ల విక్రమ్ రెడ్డి జోహార్ నగర్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ముఖ్యఅతులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే తీజ్ పండగ నాటికి మీకు కేటాయించిన 29 గుంటల భూమిలో గుడి కట్టించే ఏర్పాట్లు చేయిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా సేవాలాల్ సంఘం జవహర్ నగర్ అధ్యక్షులు మాట్లాడుతూ అందరం ఐక్యతగా ఉండి మన ఆశయాలను నెరవేర్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ సేవాలాల్ సమితి తరఫున ప్రజలందరికీ కృతజ్ఞతలు, తెలియజేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్ కుతాడి శ్రీకాంత్, రాష్ట్ర ఎరుకల సంఘం యూత్ ప్రెసిడెంట్ కుతాడి గోపీనాథ్, జవహర్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండల ముదిరాజ్, జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, ప్రధాన కార్యదర్శి పరశురాం, సంఘం సభ్యులు అధ్యక్షులు అంగోత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు రాథోడ్ రాజు నాయక్, రామ్ లాల్ నాయక్, మూడవత్ చందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి మెగావత్ రాజు నాయక్, సంయుక్త కార్యదర్శి రామావత్ శ్రీను నాయక్, రవీందర్ నాయక్, జరుపుల రమేష్ నాయక్, భూక్య రెడ్డి నాయక్, గౌరవ సంఘం అధ్యక్షులు సక్రు నాయక్, లావుడియా లక్ష్మణ్ నాయక్, దశరథ్ నాయక్, గౌరవ కమిటీ అధ్యక్షులు కారం తోట్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు

# నూతన కమిషనర్ కి త్రిలేశ్వరావు అభినందనలు తెలిపిన పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ వాస్తవ తెలంగాణ న్యూస్: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా త్రిలేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి వారికి షాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కొడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, చెరుకు పెంటయ్య, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల పనితీరు అభినందనీయం

**జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ**



నెల్లూరు, ఫిబ్రవరి 15 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :అవినీతి రహితంగా, ఎటువంటి వివక్షకు తావులేకుండా పారదర్శకంగా ప్రజల ముంగిటకే పాలన తీసుకురావాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం



గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రజలకు సత్వర, మెరుగైన సేవలు అందించడంలో వాలంటీర్ల పనితీరు అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం ఉదయం గుంటూరు జిల్లాలోని పిరంగిపురం నుంచి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా, నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సేవలందిస్తున్న వాలంటీర్ల పనితీరు అభినందనీయమన్నారు. సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లను సత్కరించాలనే గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను గుర్తించి వారిని సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో సత్కరించనున్నట్లు చెప్పారు. జిల్లాలో 12517 మందికి సేవా మిత్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు, 225 మందికి సేవారత్న పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ 30 వేలు, 41 మందికి సేవా వజ్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ 45 వేల రూపాయలు నగదు బహుమతులు అందజేసి, ప్రశంసా పత్రం, శాలువా, మెడల్ తో సత్కరించనున్నట్లు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ప్రోత్సాహకాలతో వాలంటీర్లు మరింత మెరుగ్గా తమ సేవలను ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు జడ్పీ చైర్ పర్సన్, మేయర్, కలెక్టర్ నగదు పురస్కారాలు అందజేసి, శాలువా, మెడల్, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి, అడిషనల్ కమిషనర్ శర్మద, అధికారులు వాలంటీర్లు

# ఘనంగా తిమ్మాపురం జన్మదిన వేడుకలు

రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలం వెల్లంకి, సర్నెనిగూడెం ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిదులు,అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# అశ్రునయనాల మధ్య అజాతశత్రువుకు అంతిమయాత్ర.



వాల్మీకిపురం వాస్తవ తెలంగాణ : ఫిబ్రవరి 15: బుధవారం మృతి చెందిన విఠలం గ్రామ మాజీ సర్పంచ్ ఓ.భాస్కర్ రెడ్డి అంతిమయాత్ర గురువారం అశ్రునయనాల మధ్య జరిగింది. సుమారు 30 సంవత్సరాలు విఠలం గ్రామ సర్పంచిగా ప్రజలకు సేవ అందించారు. ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించడానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తోపాటు రాజకీయ రహితంగా అనేకమంది ప్రముఖులు హాజరయ్యారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బుధవారం కుటుంబ సభ్యులు, సన్నిహితులు, శ్రేయోభిలాషుల మధ్య అంతిమయాత్ర ముగిసింది. భాస్కర్ రెడ్డి లాంటి ఆదర్శ రాజకీయ నాయకుడు మృతి చెందడంతో ఒక శకం ముగిసినట్లు అయింది. అంతిమయాత్రలో మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి, రాజంపేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి తరపున పిఆర్ఓ ఉదయకుమార్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు కృష్ణప్ప, ఆయన కుమారులు ఓ.శ్రీధర్ రెడ్డి, ఓ.మహేశ్వర్ రెడ్డి, కోడళ్ళు అహల్యా రెడ్డి, ఇందు రెడ్డి, కూతురు రేగంటి రేఖా రాణి, అల్లుడు, స్వరాజ్ కుమార్ రెడ్డి, తదతరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనార్టీ పై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషం




**- బుర్ర ఉపేంద్ర సాహు,**
**బి. ఎస్. పి. జిల్లా అధ్యక్షులు.**

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 15 :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం, జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేసుకుంటున్న క్రిస్టియన్ మైనారిటీలపై దాడికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ... జన్వాడలో బి.జె.పి ఆర్.ఎస్.ఎస్ గుండాలు మరియు మనువాద ఆధిపత్యకుల పార్టీలకు సంబంధించిన నాయకులు మూకుమ్మడిగా మెథడిస్ట్ చర్చి లోకి చొరబడి విచక్షణ రహితంగా ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి 50 మందికి పైగా గాయపరచడం అమానుషం అన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బి.జె.పి దాని మాతృ సంస్థ ఆర్.ఎస్.ఎస్ గుండాలు ఈ దుశ్చర్యకు పాల్పడడం జరిగిందన్నారు. ఆర్.ఎస్.ఎస్ తో పాటు ఆధిపత్య పార్టీలకు సంబంధించిన నాయకులు దళిత క్రైస్తవులను కొట్టి గాయపరచడమే కాకుండా హతమార్చాలని ప్రయత్నించారని అన్నారు. ఈ దాడిలో 50 మందికి పైగా గాయపడగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని కి ఎనిమిది కిలోమీటర్ల దూరంలోనే ఈ దుశ్చర్య జరిగిందంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని అన్నారు. దాడిలో గాయపడిన వారిని పరామర్శించడానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ గారు వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోనే అరెస్టు చేయడం అ ప్రజాస్వామికం అన్నారు. ఘటన జరిగి మూడు రోజులు కావస్తున్న బి.ఎస్.పి మినహా, ఇప్పటివరకు ఒక్క రాజకీయ పార్టీ కూడా ఈ దాడి గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. కేవలం ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాలి అన్నారు. ఈ ఘటనలో పాల్గొన్నటువంటి దుండగులను అందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ బాధితులకు అండగా, ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను కాపాడుకోవడానికి రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపట్టడానికైనా వెనకాడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఎం పుల్లయ్య నారపోగు ఉదయ్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్ గౌడ్, బి ఉపేందర్, పల్లె పోగు విజయ్, బచ్చలకూరి బాలరాజు, నాయకులు దారెల్లి రమేష్, షేక్ అఫ్జల్, వంశీ, శ్రీనివాస్, నెమలి శ్రీకాంత్, రాజీవ్, బొడ్డు బాబురావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలు

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి): అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ లో లంబాడీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 285వ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ని ఇందిరాగాంధీ విగ్రహము దగ్గర ఖానాజిగూడ లో నిర్వహించారు.ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక అనిల్ కిషోర్ గౌడ్ కల్లేపల్లి సంపత్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవము హిందూ ధర్మాన్ని బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడుగా భావిస్తారని ఆయన తెలియజేశారు.సేవాలాల్ లోని భక్తి భావము అహింస గుణము సామాజిక సేవ తెలియజే కథనాలు అనేకము ప్రాచుర్యం పొందాయి సేవాలాల్ జగదాంబ అమ్మవారి అనుగ్రహము పొందా రని నిజమైన భక్తుడని బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవలాల్ బోధనలు ఎంతగానో తోడ్పడ్డాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్యా నాయక్,రవి నాయక్,గోపాల్ నాయక్,రాజు నాయక్,హరి నాయక్,బాలు నాయక్, బాలరాజు నాయక్,లక్ష్మణ్ నాయక్,హరి నాయక్ స్థానిక నాయకులు



సయ్యద్ మోసిన్, ప్రభాకర్,అశోక్,అమృత తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలు





మేడిపల్లి/ పీర్జాదిగూడ వాస్తవ తెలంగాణ న్యూస్:పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవాలాల్ బంజార వెల్ఫేర్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ...యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అని అభివర్ణించారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ నాగరిక సమాజానికి దూరంగా ఉంటూ అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, వారి జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చిన మహానుభావుడు సేవాలాల్ మహరాజ్. సాంఘిక సమానత్వం కావాలంటూ, బంజారాలు ఆర్థికంగా బలపడాలంటూ పలు బోధనలు చేశారని సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.వారి ఆలోచనలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు, తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేయడం, ఆత్మగౌరవ ప్రతీకగా బంజారా భవన్ నిర్మించి లంబాడీల జీవన విధానం, సంస్కృతిని తెలిపే విధంగా గ్యాలరీలు ఏర్పాటు చేసి,బంజారాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి, పాశం బుచ్చియాదవ్, అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# దేశవాళీ చర్ల చేపల పెంపకం పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 15 :మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న "దేశవాళి తెల్ల చేపల పెంపకం " అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట,భద్రాద్రికొత్తగూడెం, మరియు నల్లగొండ జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు.ఈరోజు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి, ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచురియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, వరలకేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం గారు మాట్లాడుతూ.... మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని మంచి చేప పిల్లల మరియు చేపల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడంలో సహకరిస్తారని తెలిపారు.శ్రీ జి. ఆంజనేయస్వామి, జిల్లా మత్స్య శాఖ అధికారి, ఖమ్మం గారు మాట్లాడుతూ మత్స్య సంపదకు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని డిమాండు ఉందని, గర్భిణీ స్త్రీలు చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా, అందంగా మరియు తెలివిగా ఉంటారని, మానవుని శరీరంలోని ప్రతి అవయవానికి చేప ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుందని తెలిపారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ.... వివిధ



జిల్లాల నుంచి విచ్చేసిన మత్స్య రైతులకు స్వాగతం పలుకుతూ ఒక మత్స్య రైతు చేపల పెంపకంలో విజయం సాధించాలంటే నూటికి 60 నుంచి 70 శాతం విజయం చేపల మేత యాజమాన్యం మరియు నీటి యాజమాన్యం మీద ఆధారపడి ఉంటుందని కాబట్టి ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని తెలంగాణ మత్స్య రైతులు అవగాహన పరుచుకుని తమ చేపల పెంపకంలో మంచి విజయాలు సాధించగలరని కోరారు.శ్రీ జి శ్రీనివాస్ గౌడ్ గారు బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఆత్మ అశ్వరావుపేట డివిజన్ భద్రాద్రి కొత్తగూడెం గారు మాట్లాడుతూ చేపల చెరువులు తయారు చేయడానికి కావలసిన స్థల ఎంపిక, చెరువు డిజైనింగ్ మరియు చెరువు తయారీ ల గురించి క్షుణ్ణంగా మత్స్య రైతులకు వివరించారు.శ్రీ బి.రవీందర్ మత్స్య శాస్త్రవేత్త గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి వివరిస్తూ, చేపల పెంపకానికి కావలసిన అనువైన చేప జాతుల గురించి మరియు వాటి యొక్క ప్రాముఖ్యతను గురించి క్లుప్తంగా వివరించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్









ఆర్మూర్ ఫిబ్రవరి 15, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. ఈ ఫ్యామిలీ ఫెస్ట్ లో విద్యార్థులకు తల్లిదండ్రుల యొక్క ఔనత్యాన్ని తెలియజేయడానికి శ్రీ చైతన్య యాజమాన్యం తల్లిదండ్రులకు పాదపూజ చేసి వారి పాదాలకు నమస్కరించి తల్లిదండ్రుల దీవెనలు తీసుకునే బృహత్తరమైన కార్యక్రమం జరిగిందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు పేర్కొన్నారు.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల ఋణం ఎన్ని జన్మలెత్తిన తీసుకోలేనిది అని మనం చేసే ప్రతి మంచి పనికి ముందు తల్లిద్రండ్రుల ఆశీర్వచనాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుండి 10వ తరగతి విధ్యార్థుల మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముత్తు, ప్రైమరీ కో ఆర్డినేటర్ ప్రసన్న, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ శ్రీ విద్య, డీన్ సంతోష్,సి ఇంఛార్జి రాకేష్, ప్రీ ప్రైమరీ ఇంఛార్జి లిఖిత మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాము యాదవ్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని మల్లి కార్జున నగర్ కి చెందిన సుజాత అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ అందుబాటులో లేకపోయినా బైరు అనిల్ గారికి 10 వేల రూపయలు ఇచ్చి అందచేయమని చెప్పడం జరిగింది అంత్యక్రియలు కు ఆర్థిక సహాయం అందించిన రాము యాదవ్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత ను సన్మానించిన నకిరేకల్ ఎమ్మెల్యే



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య కి ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం తన నివాసంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేటలో అంతర్గత రోడ్ల నిర్మణానికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గురువారం రామన్నపేటలో రూ. 20.00 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామన్నపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకువస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లాల్ బహుదూర్ ,ఎంపీడీవో భూక్యా యాకూబ్ నాయక్ , ఏపీవో వెంకన్న,జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ , ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రేహాన్, బడుగు రమేష్ , ఎర్రోళ్ల లక్ష్మమ్మ, గోగు పద్మ సత్తయ్య,కాంగ్రెస్ నాయకులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకట రాజిరెడ్డి,జెల్లా వెంకటేశం, జినుకుల ప్రభాకర్ , గాదె శోభారాణి, ఎండి జెమురుద్దీన్,కొండ బుచ్చిబాబు గౌడ్ , గుత్తా నర్సింహారెడ్డి,రాయిని రమేష్, ఎర్ర శేఖర్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, సాల్వేర్ లింగం ,నోముల ప్రవీణ్, పలుగుల మల్లేశం, ఏటెల్లి పరమేష్, మోటే రమేష్, చుక్క శివకుమార్,పల్లపు రవి, గొలుసుల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరుగు గ్రామీణ,భారత్ బంద్ సమ్మెను జయప్రదం చేయండి.

**- కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి**




సూర్యాపేట టౌన్, గురువారం 15 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ) : కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు జరుగు గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతున్నది అన్నారు. “ఆక్స్ఫాం” నివేదిక ప్రకారం దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారనీ అన్నారు. 2024 ఏప్రిల్లో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్రంలో మోడీ ప్రభుత్వం తిరిగి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నది అన్నారు. చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది. వాటిని అమలు చేయకపోగా వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నది. సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నదనీ అన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించలేదు. ఆందోళన సందర్భంగా చనిపోయిన 750 రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. ఉపా చట్టం పేరుతో రైతు నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళలో పెడుతున్నది. వామపక్షాల ఒత్తిడి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు పూనుకుంటున్నది అన్నారు. బడ్జెట్లో క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నది. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ %శ్రీ%దేశవ్యాప్తంగా రేపు జరిగే గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో ప్రజలు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వాజీద్, చిత్తలూరి లింగయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రైతులపై లాఠీచార్జి ఖండించండి



ఖమ్మం వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 15 :ఢిల్లీలో రైతులపై పోలీసులు లాఠీచార్జి చేయడానికి ఖండించండి దేశానికి అన్నం పెట్టే రైతులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న విషప్రయోగం చేయడం చాలా దుర్మార్గం చర్య డివైఎఫ్ఐ ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి శీలం వీరబాబు ఖమ్మం త్రీ టౌన్ ఢిల్లీలో ప్రశాంతంగా రైతులు గిట్టుబాటు ధర కావాలని రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ధర్నా చేస్తున్న రైతులపై కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం భాష్పవాయువు లాఠీఛార్జి చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని డివైఎఫ్ఐ ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి శీలం వీరబాబు తెలిపారు ఖమ్మం త్రీ టౌన్ లో ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో రైతుల సమస్యలు పరిష్కరించాలని గిట్టుబాటు ధర కల్పించాలని ఎరువుల రేట్లు తగ్గించాలని చాలా ప్రజాస్వామ్యం యఽతంగా ధర్నా చేస్తున్న రైతుల పైన మోడీ ప్రభుత్వం చాలా నిరంకుశంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు రైతులపై లాఠీచార్జి చేస్తూ ముల్లకంచెలతో దాడులు చేసిందని తక్షణమే రైతులపై లాఠీచార్జి ఆపాలని రైతులకి కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు

# సేవలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



మాక్లూర్ మండలం మనిక్ బండార్ తండా, అమ్రద్ తండా లో సేవలల్ జయంతి వేడుకల్లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. సేవలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తండా ప్రాజలను ఉద్దేశించి మాట్లాడుతూ తండా ప్రజలు నిత్యం ప్రకృతి తో మమేకం తో ఉంటారు ఆని తండా ప్రజలు మంచికి ప్రతిరూపం అని సేవ లాల్ జయంతి నీ ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని కోరారు. తండా అభివృద్ధి కి మొదటి ప్రాధాన్యం ఇస్తం అని అన్ని పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మక్లూర్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు

# సిద్దిలగుట్ట శివరాత్రి ఉత్సవ కమిటీ ఏర్పాటు



ఆర్మూర్ ఫిబ్రవరి 15 వాస్తవ తెలంగాణ న్యూస్ ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన నవనాథ సిద్ధుల గుట్టపై శివరాత్రి వేడుకలను నిర్వహించడానికి ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో భారత్ గ్యాస్ సుమన్, పిసీ గంగారెడ్డి, కోడిగెల మల్లయ్య, గంగాదేవి రైస్ మిల్ సూరజ్, కొంతం మంజుల మురళి, ప్రశాంత్ గౌడ్, జిమ్మి సంధ్యరవి, హజారి సతీష్, శ్రీనివాస్ చెందేషి, అలిశెట్టి నరేష్, పొద్దుటూరి చరణ్ రెడ్డి, బట్టు శంకర్ లను కమిటీ సభ్యులుగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల రవి, చిట్టి రెడ్డి, చిలుక రాజు, భూపేందర్, శ్యామ్, ప్రసాద్, యోగి, భూమేష్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యం లో పాల్గొన్న మేకల మల్లిబాబు



ఖమ్మం వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 15: వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న పిసిసి రాష్ట్ర కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ రాష్ట్ర, జిల్లా నాయకులు టి పి సి సి కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇరువురు కామేపల్లి మండలంలో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలు మరియు దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి రాక తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు మీరు ఎక్కడికి వెళ్తే అక్కడికి చేరుకుంటున్నారు. బాసిత్ నగర్ గ్రామానికి చెందిన బానోత్ శంకర్, జ్యోతిల కుమార్తె చి ల సౌ యశ్వంతి, చి. సురేష్, లాల్య తండాకు చెందిన భూక్య బిచ్చాలు, లక్ష్మి ల కుమారుడు రాంకుమార్,శ్వేతల, కూసుమంచికు చెందిన దోతి నాగేంద్ర,ఉపేంద్రమ్మ ల కుమారుడుయాకూబ్ యాదవ్ మహేశ్వరి ల వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ముద్దులపల్లి అబ్బాస్ పురం గ్రామాలలో దశదినకర్మలలో పాల్గొని మృతుల బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు దేవండ్ల రామకృష్ణ, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ధరావతులాలు, ధరావత్ హరిచంద్ర, దొడ్డ వేణు,కాలసాని వెంకట బిక్షం, ఉపేందర్ కాత్రాల రాంబాబు, ఇమ్మడి రామనాథం సురేష్, కాత్రాల రోశయ్య బాలు వీరన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంతు సేవాలాల్ జయంతి



ఘనంగా సంతు సేవాలాల్ జయంతి కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 15: మండల ప్రజా పరిషత్ లో ఘనంగా శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు. గిరిజన మహిళలతో కలిసి గిరిజన నృత్యం చేసిన తహసిల్దార్,ఎంపీపీ, ఎంపిఓ తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజు 285 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గారి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమంలో భాగంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించి సేవలాల్ మహారాజ్ కీ నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఉద్దేశించి ఎంపీపీ బోడ మాంగిలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు సేవలాల్ మహారాజని గిరిజన ప్రజలను మహా ఉన్నత స్థాయిని తీసుకెళ్లడంలో అతని యొక్క కృషిని కొని ఆడారు గతంలో మహమ్మదీయులు, ఢిల్లీ సుల్తాన్ల, బ్రిటిష్ కాలంలో గిరిజనులను ఏక తాటిగా తెచ్చి మహమ్మదీయుల దండయాత్రనూ తిప్పికొట్టారనీ,సంచార జాతులుగా నివసిస్తున్న గిరిజనులకు వారిలో వృత్తిలను పెంపొందించి ఆర్థిక అభివృద్ధి కోసం సేవలాల్ శ్రమించారనీ, గిరిజన ప్రజల అలవాట్లు, నివాస సంబంధించిన సామాగ్రి సంబంధించిన ఆచారాలు పెంపొందించడంలో గిరిజనులలో చైతన్యాన్ని పెంపొందించడంలో సేవలాల్ మహారాజ్ కృషి చేశారనీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సేవలాల్ మహారాజ్ యొక్క కృషిని కొనియాడుతూ జయంతినీ సెలవుదినంగా ప్రకటించిందని, గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సేవలాల్ మహారాజ్ యొక్క జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ యొక్క ఆశాల కోసం నిరంతరంగా పోరాడుతున్నామని గత ప్రభుత్వంలో సేవలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, సెలవుదినంగా ప్రకటించాలని ఎన్నో పోరాటాలు చేసినా మా సమస్యలు పరిష్కారం చేయలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా ఎంపీవో రాజేశ్వరి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజన ప్రజల సంస్కృతి, సంప్రదాయను, ధర్మాలను ప్రపంచానికి మార్గదర్శికంగా మార్చారనీ, గిరిజన ప్రజలందరూ సేవలాల్ మహారాజ్ నీ ఆదర్శంగా తీసుకుని వారు పాటించిన ధర్మాలను పాటించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసాహయం నరేష్ రెడ్డి మాట్లాడుతు మండల పరిధిలోని గిరిజన ప్రజలకు ఎలాంటి సమస్యలున్న నేను పరిష్కారం కోసం శ్రమిస్తున్నానని గిరిజనుల యొక్క ఆరాధ్య దైవం శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరెంట్ నజీరు, ఏపీఓ నరసింహారావు, డిటీ నర్సింహారావు, ప్రజాప్రతినిధులు తిరుపతి నాయక్, శ్రీను నాయక్, రాజ్ కుమార్, కొమ్ము శీను, చీమ్లా నాయక్,రాందాస్ నాయక్, పాప నాయక్, వసంత్ కుమార్, వీరన్న నాయక్,నాగ్య సాబ్, భిక్య నాయక్,పాండు నాయక్, భుజ్య నాయక్,పంతులు నాయక్, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ లో ప్రభుత్వ డ్రీగ్రీ కళాశాల ఏర్పాటు చెయ్యాలి

**- ధర్నా నిర్వహించిన ఏబీవీపీ నాయకులు.**




ఘట్కేసర్ - వాస్తవ తెలంగాణ న్యూస్ :ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులు అంకం శ్యామ్ కిరణ్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ఫలితాలు సాధించినటువంటి నిరుపేద విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని మేడ్చల్ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గుచేటుఅని. ఉమ్మడి ఘట్కేసర్ మండలం లోని గ్రామల్లో ని పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష గా మారిందని. స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి తమ కళాశాలలనువిశ్వవిద్యాలాయలుగా మార్చటంలో చూపిస్తున్నటువంటి శ్రద్ధ తమ తమ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయడంలో చూపించటం లేదని. ఎన్నికల సమయంలో మాత్రం మండలానికి డిగ్రీ కాలేజ్ అంటూ ప్రగల్బాలు పలుకుతూ ప్రజాప్రతినిధులు ఇస్తున్నటువంటి హామీలు నీటి పైన రాతలుగా మిగిలిపోతున్నాయిఅని. చిత్తశుద్ధి ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులు డిగ్రీ కాలేజీ కోసం రాజకీయలకు అతీతంగా ఏబీవీపీ చేస్తున్నటువంటి పోరాటంలో కలిసి రావాలని. ప్రజాప్రతినిధులు స్పందించక పోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో ఉద్యమం ఉద్రిక్తం చేస్తాం అని హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ నగర కార్యదర్శి భాను, టెక్నికల్ సెల్ సచిన్, నవీన్,శివ,అభి, నాగరాజు ఏబీవీపీ కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028